తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగామ | ములుగు | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | మహబూబాబాద్
నిర్మల్ | మంచిర్యాల | కొమురం భీం ఆసిఫాబాద్
శనివారం
27 సెప్టెంబర్ 2025
పేజీలు : 08



# జంగల్‌ను ఖతం పట్టిస్తున్నరు!

- తాగి సీసలు, అబుల్కాలు అన్నే పడేస్తున్నరు
- అవ్విట్ని జీవరాసులు తింటున్నయ్
- ఖరాబ్ ఖరాబ్ ఔతున్న ఎడ్లపురం జంగల్
- ఏండ్ల నుంచి గిదే కథ నడుస్తున్నది
- గిట్లైతే పర్యాటకం యాడుంటది







**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** పర్యాటకం అంటే తిరిగి తెలుసుకోల ఇంకొక్కోల్లకు చెప్తే అబ్బ అనాల! కని చెప్పుడు గిప్పుడు ఏం లేదు ఉల్టా ఖరాబ్ చేస్తున్నరు. మన ఎడ్లపురం జిల్లాల మస్త్ కనిపిస్తది. యాడ సూసిన పెద్ద పెద్ద జంగల్, ఆగులు, జంగల్ల జింకలు, నెమ్లీలు, ఇంక పాత పాత దేవుండ్ల గుడులు, ఇంక కొన్ని జాగలల్ల జమాన్ల కట్టిన ప్రాజెక్టులు గివ్వన్నిటి తోటి మన జిల్లాకు మస్తు పేరు అచ్చింది.కానీ గిప్పుడు ఉన్న పేరు పోతున్నది జంగల్ ఖతం ఔతున్నది. ఎట్లన్టే తాగుడు, తినుడు, తిన్న ఇస్తార్లు అన్నె పడేసుడు. బస్ ఖతం ఇంటికి వొయ్ పండుడు. దీంతోటి జంగ్లాత్ అంత కంపు ఆసన కొట్టి ఎందుకు పన్కి రాకుండా ఐతాన్నది గిదంత మీకెందుకు చెప్తున్న అంటే ఇయ్యాల్ల ప్రపంచ పర్యాటక దినోత్సవం అన్న మాట. ఇగ దీనిపై మా జనంసాక్షి పేపర్ ఇన్పిస్తున్న కథ. ఐతే సదువుండ్రి..

ముందు మన ఎడ్లపురం జిల్ల ఎంత సోవ ఉండే అంటే పల్లెటూర్లల్ల పొంట పోతున్న కమాన జంగల్, మర్ల పెద్ద పెద్ద ఆగులు, రైలు పట్టల కింద పెద్ద పెద్ద పూల్గులు, పాత గుడులు ఎన్నో తీర్ల గిట్ల కనిపిస్తుండే అవ్విన్ని సూసి మస్తు గమ్మత్తు ఐతుంటిమి. కని గిప్పుడు మనం సూసినై అవ్వేనా అని ఇచ్చంత్రం ఔతున్నం అన్నం మరి అస్సల్ పర్యాటకం అంటే జంగల్, మళ్ల జమానాల కట్టిన పాత గుడులు, లేకుంటే పెద్ద పెద్ద పాత జమాన బిల్డింగులు, జంగలల్ల ఉండే జీవరాసులు, ఇచ్చంత్రం ఉండే జాగలు, ఏండ్ల కామాన అస్తున్న మన ఆచారాలు, సాంప్రదాయాలు,అసుంటిమీద మనం లెంకాల అవ్విట్నీ సూసి ఏమో నేర్సుకోల!

తెల్లారి అందరికి చెప్పాల కని అట్ల లేదిగ ఓల్లంటాల్లు ఇప్పుడు ఎంజేస్తుండ్రన్టే అవ్వి సూసి నేర్సుకునుడేమో కని ఉన్నయ్ కుడ ఖరాబ్ ఖరాబ్ యేస్తున్నరు. మిగతా 9లో..



# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 26(జనంసాక్షి) :** నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీపీవో దేవరాజు పేర్కొన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ బాలుర, బాలికల పాఠశాలలలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగు నీరు, మరుగుదొడ్లు, మిగతా 9లో..



# జిల్లా వ్యవసాయ అధికారిగా వెంకట్

- రైతులకు సేవలందించండి
- ఎమ్మెల్సీ దండే విటల్

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 ( జనవరి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిగా వెంకట్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలో ఎమ్మెల్సీ దండే విటల్ ను కిందిస్థాయి వ్యవసాయ అధికారులతో కలిసి ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా జిల్లా వ్యవసాయ అధికారి కలిశారు. ఇప్పటివరకు జిల్లా వ్యవసాధికారిగా పనిచేసిన శ్రీనివాసరావు విధుల్లో నిర్లక్ష్యం కారణంగా కలెక్టర్ వెంకటేష్ సిఫారసు మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో మంచి సలహాలు సూచనలు ఇచ్చి పంటలు దిగుబడి కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ని కలిసిన వారిలో కాగజ్నగర్ డివిజన్ వ్యవసాయ అధికారి మనోహర్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి ప్రజలకోసం కేంద్రం జీఎస్టీ తగ్గింపు

- ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ రూరల్, సెప్టెంబర్26 (జనంసాక్షి) :** పేద,మధ్య తరగతి ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందని నిర్మల్ శాసన సభ్యులు మహేశ్వర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ఒక మంచి నిర్ణయమని,పేద మధ్యతరగతి ప్రజలకోసం కేంద్రం జీఎస్టీ తగ్గింపుపై విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి సుజుకి షోరూం లో జీఎస్టీ తగ్గింపు అనంతరం కొనుగోలు చేసిన పలు వాహన దారులకు శుభాకాంక్షలు తెలిపారు. మధ్యతరగతి ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా మారుతి కార్లపై ఏకంగా1,20,000/రూ.లు తగ్గిందని ఇది కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ మధ్యతరగతి ప్రజల కొరకు తీసుకున్న సంచల నిర్ణయమని అన్నారు. కేవలం కార్ల పైనే కాకుండా ట్రాక్టర్లు,ఎలక్ట్రానిక్ టీవీ లు,రిఫ్రిజిరేటర్లు,ఎయిర్ కండిషనర్ లు,ద్విచక్ర వాహనాలు ఇలా ప్రతి దానిపై జీఎస్టీ తగ్గింపు చేశారన్నారు.హెల్త్ ఇన్సూరెన్స్ పై ఏకంగా సున్న శాతం జీఎస్టీ చేయడం హర్షణీయం అన్నారు. ఇది పేద మధ్యతరగతి ప్రజల ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్,సరికేల గంగన్న,రమణ రెడ్డి,ముత్యం రెడ్డి,కార్తీక్, అడ్వాల రమేష్,ముత్యం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఊర పందుల ఆవాసాలుగా ఆర్అండ్ఆర్ నూతన భవనాలు

- లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించింది పందుల కోసమేనా..?




**మల్హర్, సెప్టెంబర్ 26(జనం సాక్షి) :** మండల కేంద్రమైన తాడిచెర్ల - కాపురం ఓసిపి బ్లాక్ 01 కింద గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు అందజేసిన పునరావాస స్థలంలో సకల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించిధ ఆర్అండ్ఆర్ పునవాస స్థలంలో ఒక కమ్యూనిటీ హాల్, అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ భవనాలు అన్ని హంగులతో నిర్మాణం పనులు పూర్తి చేశారు. కాగా ఈ భవనాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం పూర్తి చేశారో అంతే నిర్లక్ష్యంగా వదిలేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లక్షలాది రూపాయల నిధులతో చేపట్టిన భవనాలు పందులకు ఆవాసాలుగా మారి దయనీయ పరిస్థితిలో ఉన్నాయి. మండల తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ భవనాలపై పర్యవేక్షణ చేసే నాథుడే లేక ఊర పందులకు ఆవాసాలుగా మారాయి. దీంతో స్థానిక ప్రజలు రాజుల సొమ్ము రాళ్ల పాలేన అని ఆరోపిస్తున్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**సారంగాపూర్, సెప్టెంబర్26 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామంలో రూ. 32.50 లక్షలతో స్వర్ణ వాగు ఎడమగట్టుపై గల లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులు త్వరలో పూర్తి చేయాలని అధికారులకు అదేశించారు. ఈ పనులు పూర్తయితే గ్రామంలో రైతులకు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ శ్యామ్ గడ్ కోట వద్ద స్వచ్ఛత హి సేవ




**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 26,(జనంసాక్షి):** నిర్మల్ పట్టణంలోని శ్యామ్ గడ్ కోట వద్ద స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ,తన సిబ్బందితో కలిసి పరిసరాల్లో పరిశుభ్రత ,పారిశుద్ధ్య పనులు చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహించబడుతుందని అన్నారు.. నేను ఈ సంకల్పం నెరవేర్చడానికి ప్రతి సంవత్సరం 100 గంటలు అనగా ప్రతివారం రెండు గంటలు స్వచ్ఛందంగా పనిచేయటానికి కేటాయిస్తాను.కాబట్టి పట్టణంలోని యువకులు , స్వచ్ఛంద సేవ సంఘాలు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంల సానిటరీ ఇన్స్పెక్టర్లు. దేవిధాస్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు దుర్గామాత బోనాలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం బూడిద గడ్డ బస్తీ వద్ద నెలకొల్పిన దుర్గామాత వద్ద నేడు బోనాల పండగ నిర్వహించబడుతు ందని విగ్రహ దాత పీక లక్ష్మణ్ తెలిపారు. రేపు శనివారం అమ్మవారి వద్ద హెూమం నిర్వహించబడుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో భవాని మాతలు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసి అమ్మ వారి కృపకు పాత్రులు కావాలన్నారు. వివరాలకు 9550971997 సంప్రదించాలన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**నస్పూర్ (జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని రజక సంఘం కార్యాలయ స్థలంలో రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డిపల్లి రాజయ్య, ఉపాధ్య క్షులు నగునూరు సారయ్య, రాగళ్ళ రాజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొనగా చాకలి (చిట్యాల) ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పో రాటంలో మడమ తిప్పని పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని,1940-1944 మధ్య కాలంలో విస్నూర్‌లో దేశముక్ రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగి భూమికోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎర్ర జెండా పట్టిన ఐలమ్మ భూ పోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని కొనియా డారు.ఆమె ధైర్యసహసాలను పునికిపుచ్చుకొని ప్రజా సమస్యలపై పోరాడాలని కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచాలి

- **ఇంటర్మీడియట్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు**



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26, (జనంసాక్షి):** విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల సమన్వయంతో విద్యార్థుల భవిష్యత్తును మెరుగు పరచాలని ఇంటర్మీడియట్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు కళాశాలను పరిశీలించి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల మద్దతు లేనిదే పిల్లల హాజరు శాతం పెరుగదని అన్నారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు సమన్వయంతో విద్యార్థుల భవిష్యత్తును మెరుగు పరచాలని సూచించారు. రాబోవు పరీక్షలకు ఇప్పటి నుంచే చాలా క్రమశిక్షణతో కళాశాలకు వచ్చి,పాఠాలు నేర్చుకొని జరగబోవు పరీక్షలలో మంచి ఫలితాలు సాదించాలన్నారు. మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్, వివిధ సెట్స్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు అంకితభావంతో చదివి ర్యాంకులను సాధించాలని కోరారు. ఇంటర్మీడియట్ శాఖను స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నారని, మీకు ఏ నిధులు కావాలన్నా ఇస్తానని హామీ ఇచ్చారని వివరించారు. ఎఫ్ఆర్ఎస్ఎస్ అందరూ ఉపయోగించుకోవాలని, తద్వారా అటెండెన్స్ పెరుగుతుందని అన్నారు. అధ్యాపకులకు, విద్యార్థులకు టైం ఫంక్ష వాలిటీ అర్థమవుతుందని, మంచి క్రమశిక్షణ నెలకొంటుందని సూచించారు. ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ మంచి ఫలితాలు వచ్చాయని అభినం దించారు. మంచిర్యాల డిఐఓ కటకం అంజయ్య అధ్యాపకులను ప్రిన్సిపాల్ ను అభినందించారు. ప్రిన్సిపాల్ కళాశాలకు సంబంధించిన మెగా చాటును పిపిటి ద్వారా సూచించారు. అధ్యాపకులను ఉద్దేశించి, విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో విద్యుత్ భద్రత పై ప్రత్యేక వర్క్ షాప్




**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** సింగరేణి జిఎం కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏరియా జిఎం ఎం శ్రీనివాస్ అధ్యక్షతన డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎలక్ట్రికల్ సౌత్ సెంట్రల్ జోన్ రాజ్ కుమార్,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ జోన్ కోమల్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా శుక్రవారం విద్యుత్ భద్రత పై ప్రత్యేక వర్క్ షాప్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఎలక్ట్రికల్ ఇంజనీర్లు,ఎలక్ట్రికల్ సూపర్వైజర్లు,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల పాత్ర అతి ముఖ్యమైనదని,సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు ఎల్లవేళలా ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను తెలియజేస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు.భవిష్యత్తులో సింగరేణి సంస్థలు ఎటువంటి ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతన పద్ధతిలో బొగ్గు ఉత్పత్తి చేస్తూ ప్రమాదరహిత సింగరేణిగా ఉండాలని సూచించారు. అనంతరం శ్రీరాంపూర్ ఉపరితల గని సబ్ స్టేషన్ ను సందర్శించి రక్షణ చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ టి రమణా రావు,ప్రాజెక్టు ఇంజనీర్లు రామకృష్ణా రావు,నాగరాజు,గనుల గ్రూప్ ఇంజనీర్లు సాంబశివరావు, శ్రీనివాస భట్టాచార్య,ఏ మోహన్,శ్రీరాంపూర్ ఏరియా ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, సూపర్వైజర్లు,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన మాత



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. 5వ రోజు భక్తులు 61లక్షల 61 వేల 666 రూపాయల విలువ గల నోట్లతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి అవతారంలో కొలువుదీరిన అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సామూహిక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాతను తిలకించడానికి పెద్ద ఎత్తున వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి తరలి వచ్చారు. అమ్మవారి ధనలక్ష్మి అవతారం భక్తులను ఎంతగానో ఆలరించింది.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**నడికూడ, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో వేడుకలను రాష్ట్ర రజక సంఘాలకో కన్వీనర్, నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఐలమ్మ చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు.

## రావణాసురుని చిత్రపటానికి పాలాభిషేకం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో శుక్రవారం ఉమ్మడి దళిత సంఘాల ఆధ్వర్యంలో రావణాసురుని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ద్రావిడ రాజ్యాల చక్రవర్తి, బహుజనుల ప్రతినిధి, రావణాసురుడు అని అన్నారు. రావణాసుర వదను బెల్లంపల్లి పట్టణంలో నిలిపివేయాలని కోరుతూ రావణాసురుని చిత్రపటానికి పూల మాలలు వేసి పాలాభిషేకం చేసినట్లు దళిత సంఘాల నాయకులు తెలిపారు. రావణాసుర బెల్లంపల్లి పట్టణంలో అడ్డుకుంటామని పునరు ధ్ఘటించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకల

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. చెన్నారావుపేట రజక కుల పెద్ద చాపర్తి రాజు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల పోరాట పటిమను ప్రపంచానికి చాటిన నిప్పు కనిక, వీర వనిత, వీరనారి,చాకలి ఐలమ్మను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మర్రి రమేష్, ఉప్పుల రాజకుమార్, మర్రి మధుకర్, గట్ల కృష్ణయ్య, పరకాల కొమురయ్య, మడుప రాజ్ కుమార్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్, మండల కేశవులు, మండల మల్లయ్య, చిరుతం రాజు, మీసేవ కృష్ణ, గొడిశాల స్వామి, చిలుకూరి కిరణ్, శంకేసి ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

- చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో నల్ల శ్రీవాణి ఆధ్వర్యంలో చెన్నారావుపేటలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పిటిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పశుసంవర్ధక శాఖ వరంగల్ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల అధికారులు ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.ప్రజాస్వామ్యం యొక్క బలం పారదర్శక ఎన్నికల నిర్వహణలోనే ఉందని ప్రతి ఓటు విలువైనదని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల విధానాన్ని నిష్పక్షపాతంగా, న్యాయంగా నిర్వహించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారి తన విధిని కర్తవ్యబద్ధంగా చట్టబద్ధంగా నిర్వహించాలని శిక్షణ ద్వారా ఇచ్చిన సూచనలను అమలులో కచ్చితంగా పాటించడం ద్వారా ఎన్నికలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్లుగా పిన్నింటి బాలాజీ రావు, వి. సుధీర్ బాబు పాల్గొని ఎన్నికల నిబంధనలు, విధివిధానాలు, ఓటింగ్ ప్రక్రియ,



కౌంటింగ్ విధానం, ఎన్నికల ఫారములు నింపే విధానం, బ్యాలెట్ బాక్సుల వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా పారదర్శకంగా నిర్వహించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని ఆమె తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని సరళ, చెన్నారావుపేటలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

## మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** స్వస్థ నారి,స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం భీమదేవరపల్లి మండలం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రత్యేక స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ హారికా హాజరై మహిళలకు రొమ్ము క్యాన్సర్,నోటి క్యాన్సర్ గర్భాశయ ముఖం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ హారికా మాట్లాడుతూ క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత అవసరం ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడం వల్ల చికిత్స సులభంగా జరుగుతుందని.త్వరగా కోలుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వంగర వైద్య అధికారి డా. రుబీనా, వైద్య సిబ్బంది,గ్రామ మహిళలు  పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ,జయంతి వేడుకలు

- కన్యకా పరమేశ్వరి పంక్షన్ హాల్ లో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



**గూడూరు,సెప్టెంబర్26 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి ప్రతికగా నిలిచిన ఐలమ్మ పోరాటం మరువలేనిదని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాస మల్ల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో చాకలి ఐలమ్మ 130వ, జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించినారు.ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,రజాకారాలు ఎదిరించిన వీర వనిత ఐలమ్మ అని, పెత్తందారీ వ్యవస్థపై ఉక్కు పిడికిలెత్తిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంబాబు నాయక్,మేరెడ్డి సురేందర్,పడాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**చిట్యాల సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** మండల కేంద్రంలో శుక్రవారం రజక సంఘం మండల అధ్యక్షులు ముస్పాపురి కుమారస్వామి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు అందజేసి, సామాజిక హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐలమ్మ పోరాట పటిమను, పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం ముందడుగు వేయాలని తెలిపారు. నాటి రోజుల్లో రాజాకారులను, భూస్వాములను ఎదిరించి పోరాడిన యోధురాలని, బడుగు బలహీన వర్గాల తరపున పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ముస్పాపురి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఉప్పుల కిరణ్ , మండల నాయకులు పాండురాల వీరస్వామి, పాల్గొన్నారు.




# సీఎం, సహాయ నిది చెక్కు పంపిణీ



**పెంచికల్ పేట్ సెప్టెంబర్, 26,(జనంసాక్షి):** పెంచికల్ పేట్ మండలంలో ని ఎల్కపల్లి గ్రామానికి చెందిన,నల్లగొండ. సాగర్, అనారోగ్యంతో, ప్రవేటు ఆసుపత్రికి, చికిత్స చేసుకొని  సీఎం సహాయ నిదికి, దరఖాస్తు చేసుకోవడంతో, అతనికి  సీఎం సహాయ నిది నుండి, 15,వేల రూపాయలు మంజూరు కావడంతో, శుక్రవారం రోజున  బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలోచెక్కును అతనికి అందజేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**ఖానాపూర్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు విడుదల చేసిన సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటాలకు పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలిసి మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్ మాట్లాడారు. పట్టణంలో మురికి కాలువలు రోడ్లు మరమ్మత్తులతో పాటు గుడ్డోని కుంట, కప్పలగుంటల సుందరీ కరణ కోసం ఈ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులను వెచ్చించి అభివృద్ధికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# పండగకు ప్రత్యేకంగా సోలార్ లైట్లు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26, (జనంసాక్షి):** దసరా పండగకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోలార్ లైట్లు ఏర్పాటు చేయించారని నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ తెలిపారు. నెన్నెల మండల వ్యాప్తంగా మొత్తం 15 సోలార్ లైట్లు మంజూరు చేశారని, శుక్రవారం నాటికి మొత్తం లైట్లు బిగించడం పూర్తయిందని వివరించారు. నెన్నెల ఎస్సి కాలనీలో ఒకటి, బెస్త వాడలో ఒకటి, జెండా వెంకటాపూర్ పోచమ్మ ఆలయం వద్ద, కొత్తూరు బోయిని రాజశేఖర్ ఇంటి సమీపంలో, నందులపల్లిలో ఇందూరి రాయమల్లు ఇంటి సమీపంలో, మైలారంలో ఎస్టీ కాలనీలో, జెడ రఘులయ్య ఇంటి సమీపంలో, గుండ్ల సోమారంలో కోట ధర్మయ్య ఇంటి సమీపంలో, చిత్తపూర్ లో బోగారపు మల్లేష్ ఇంటి సమీపంలో, గొల్లపల్లిలో బక్కోల్ల అనిల్ ఇంటి సమీపంలో, కోణంపేటలో రాంటెంకి జయరాం ఇంటి సమీపంలో, మెట్ పల్లిలో హనుమాన్ ఆలయం వద్ద, నర్వాయిపేటలో ఎక్స్ రోడ్ చౌరస్తా వద్ద, ఆవడంలో ఎల్కటూరి లక్ష్మణ్ ఇంటి సమీపంలో, ఘనపూర్ లో ఎస్సి కాలనీలో సోలార్ లైట్లు బిగించినట్లు ఆయన వివరించారు. దసరా పండగ సందర్బంగా సోలార్ లైట్లను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని టేకుల బస్తీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కన్నూరి ఓదెలు దశదినకర్మకు శుక్రవారం బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు హాజర య్యారు. ఓదెలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఓదెలు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఓదెలు కుమారులైన రాయాలింగు, వెంకటేష్ ను ఓదార్చారు. ఓదెలు కుటుం బానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచం దర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, డీసీసీ కార్యదర్శి గెల్లి జయరాం, సూరం రవీందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సి సెల్ నాయకుడు మల్లారపు చిన్నరాజం, మాజీ పట్టణాధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండి రాము, ఎస్సి సెల్ జిల్లా నాయకుడు రామగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కుమార్, దావ రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎంపీ కడియం కావ్య, మేయర్ సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ న్యూ శాయంపేట జంక్షన్ వద్ద ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఇతర అధికారులు, కుల సంఘాల నాయకులు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాచిదేవ ట్రస్ట్ భవనంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**మల్హర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** తెలంగాణ తల్లి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనీత అని రజక సంఘము మండల అధ్యక్షులు పావురాల ఓదెలు అన్నారు. దొరల గడిలను కులదోసిన నిప్పు కనిక మన తల్లి సాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఐలమ్మ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పావురాల ఓదెలు, ఉపాధ్యక్షుడు కనుకుల రాకేష్, ప్రధాన కార్యదర్శి పైడాకుల సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పైడాకుల లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు పైడాకుల రాజా సమ్మయ్య, వీరితోపాటు రజకుల అయిటిపాముల సమ్మయ్య, పైడాకుల రాజేశం, పైడాకుల రాజసమయ్య,నిర్మల రవి, నడిగోట సదవల్లి, నిమ్మల కేదారి, నడిగొట బాలయ్య, రజక సోదరులంతా పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**లక్సెట్టిపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** లక్సెట్టిపేట మున్సిపాలిటీ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రజక సంఘం లక్సెట్టిపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు... ముందుగా ఐలమ్మ విగ్రనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు...ఈ కార్యాకమానికి ముఖ్య అతిథి గా మున్సిపల్ కమీషనర్ కలగుర విజయ్ కుమార్ పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతు ఐలమ్మ స్ఫూర్తి, పోరాట చరిత్ర,ఆమె జీవిత మార్గం, విభిన్న సంఘటనల కథనం అలాగే మన ప్రజలకు ఆమె ఇచ్చిన దిశను మనసారా భావిద్దాం."జీవిత పరిచయం: పరిచయకర్త అని చాకలి ఐలమ్మ 1895లో జన్మిం చారు. సామాజిక విధ్వంసకుల పరబాలానికి వ్యతిరేకంగా నిరంకుశ దొరల పాలనను ఎదుర్కొని, భూమి కోసం రైతులతో కలిసి అవిశ్రాంత పోరాటం సాగించారు. ఆమె ధైర్యం, మక్కువ, త్యాగం తెలంగాణ ముఖ్యయోధురాలుగా చారిత్రలో నిలిచింది." అని అన్నారు.. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్,అమీర్, రజక సంఘం నాయకులు ప్రెసిడెంట్ బుసిరాజుల చిన్న లింగన్న య్య . పెద్ద లింగన్న అయిళ్ల సత్తయ్య మున్న తిరుపతి శంకర్ సత్తయ్య శేష రాజన్న లక్ష్మణ్ రమేష్ చంద్రయ్య భీమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు..

# విద్యాతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

- విద్యార్థులను కళాశాలకు పంపించే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి
- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పరుశురాములు



**గూడూరు,సెప్టెంబర్26 (జనంసాక్షి):** విద్యార్థులు చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని,విద్యార్థులను కళాశాలకు ప్రతిరోజు వచ్చే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.పరుశురాములు అన్నారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన నూతన సంస్కరణలు,విద్యార్థి యొక్క ప్రగతిని, విద్యార్థుల హాజరు శాతాన్ని,భవిష్యత్తు విద్యాభివృద్ధికై తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం నిర్వహించనైనది.ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి మంచి స్పందన వచ్చిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని,అన్ని రకాల సౌకర్యాలు కలిగిన కళాశాల అందుబాటులో ఉందని, క్రమశిక్షణకు మారుపేరుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని,విద్యార్థులకు ఆటలను, క్విజ్,విద్యతో పాటు ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక సేవ దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.విద్యార్థులను తప్పని సరిగా ప్రతిరోజు కళాశాలకు పంపించే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించండి

- ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమరం భీం/ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు క్రీడ మైదానంలో ఈనెల 29న జరిపే సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సద్దుల బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ అధికారులు, పట్టణ హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించే మైదానాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ వేడుకలకు ప్రత్యేకత ఉందని అన్నారు. గౌరీదేవిని వివిధ రూపాల్లో కొలుస్తూ ఈ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ మహిళలకు, ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డిఈ రమాదేవి, హిందుత్వ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ సింగం శ్రీనివాస్, కాగజ్ నగర్ మండల బిజెపి అధ్యక్షులు పుల్లా అశోక్, బిజెపి నాయకులు శివ గౌడ్, అశోక్, అరుణ్ లోయ ఎస్ పి ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**దస్తురాబాద్, సెప్టెంబరు 26 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని తహసిలాదర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తహసిల్దార్ బత్తుల విశ్వంబర్ మాట్లాడుతూ 1940 దశకం లో రైతు కౌలు హక్కుల కోసం జమీందారులకు ఎదురు నిలిచిన మహిళగా ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు నేటి తరాలకు ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ యాదవ్ రావ్,సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** టీజీవోస్, టీఎన్జీవోస్ ల ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ సంబరాల వాల్ పోస్టర్ను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఐడిఓసి కార్యాల యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిజిఓస్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎల్ విజయలక్ష్మి, కార్యదర్శి ఏ సునీల్ కుమార్తో పాటు కార్యవర్గ కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. నేడు 27 న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాల కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి హాజరుకావాలని నిర్వాహకులు కలెక్టర్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి మల్లీశ్వరి, ఆర్టీవో ఎండీ సంధాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాటం చేసి, నాటి భూస్వాముల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం హర్షనీయమన్నారు. ఆమె పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు సెగ్గం సిద్ధు, కటకం జనార్ధన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల నిరాహార దీక్ష



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 26(జనంసాక్షి):** మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ నాలుగు మండలాల మిషన్ భగీరథ కార్మికులు అధ్యక్షులు కాళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు శాంతియుత నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు గత నాలుగు నెలల నుండి జీతాలు రాక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీ యమన్నారు. ప్రతి కార్మికునికి పిఎఫ్ మరియు ఈఎస్ఐ సదుపాయం కల్పించి, ఐడి కార్డులు ఇప్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# గూడూరును నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

- నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి సురేందర్



**గూడూరు,సెప్టెంబర్26 (జనంసాక్షి):** గూడూరు ను నియోజవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి సురేందర్ డిమాండ్ చేశారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో గూడూరు నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్,బిజెపి,టిఆర్ఎస్,ఎం సిపిఐ(యూ)సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ, వివిధ కుల సంఘాల అధ్యక్షులతో సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు నియోజకవర్గాల పునర్విభజన డీలిమిటేషన్ ఏర్పాటు చేయబోతున్నారని గుర్తు చేస్తూ,గతంలో గూడూరు తాలూకాగా,సమితిగా,నేడు సర్కిల్ గా గూడూరు కేంద్రంగా పరిపాలన కొనసాగుతుందని, అన్ని అర్హతలు హంగులు కలిగి ఉందని,ఈ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం అభివృద్ధి కోసం, ఈ ప్రాంత అన్ని రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు నియోజకవర్గం కోసం చేసే ఉద్యమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**– నియోజకవర్గ సాధన కోసం మండల కమిటీ ఎన్నిక**

గూడూరు నియోజకవర్గ సాధన కోసం మండల కన్వీనింగ్ కమిటీ వేయడం జరిగిందని, కన్వీనర్ గా మేరెడ్డి సురేందర్,కో–కన్వీనర్లుగా జోగా రణధీర్, ,నూకల సురేందర్ ,బీరం శ్రీపాల్ రెడ్డి ,చీదురు వెంకన్న,ముఖ్య సలహాదారులుగా జలగం సంపత్ రావు,కత్తి స్వామి,చేల్పూరి వెంకన్న,రూపురెడ్డి వెంకటరెడ్డి,నూకల ఉపేందర్,లను సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీలు కుల సంఘాల పెద్దల సమక్షంలో కమిటీని ఎంపిక చేశారు. మండల సభ్యులుగా అన్ని కుల సంఘాల మండల అధ్యక్షులను, అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులను ఎంపిక చేయడం జరిగిందని, ఈనాటి సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు కుల సంఘాల బాధ్యులు గుర్రపు ఏకాంబరం, ఎస్కే ఖాసీం,పొన్నం వెంకన్న, పొడుగు కృష్ణమూర్తి, బండి శ్రీను,పోగులకొండ ఐలయ్య,అడ్డూరి బ్రహ్మచారి,వల్లపు శ్రీనివాస్,బోడ ఎల్లయ్య,ఎడ్ల అశోక్ రెడ్డి, పాల్గొన్నారు.

# వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి

- బాలసముద్రం ఫ్రీడం పార్క్ ప్రాంతంలో శానిటేషన్ పరిశీలన
- రామన్న పేట ప్రాంతంలో మురికి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా పరిధి లోని హన్మకొండ బాలసముద్రం ప్రాంతం లోని ఫ్రీడం పార్క్ సమీపం లో పలు ప్రాంతాల తో పాటు వరంగల్ పరిధి రామన్న పేట ప్రాంతం లో శానిటేషన్, ఇంజనీరింగ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నగరం లోని పలు ప్రాంతాలలో వరద నీరు నిలిచే అవకాశం ఉంటుందని అట్టి ప్రాంతాల్లో ఎప్పటికపుడు నీటిని తొలగించాలని అన్నారు.ఇదే ప్రాంతంలో జే సి బి నుండి టిప్పర్ లోకి తరలిస్తున్న చెత్త తరలింపు విధానాన్ని మేయర్ పరిశీలించారు.వరంగల్ పరిధి రామన్న పేట ప్రాంతం లో వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక వైపు ప్రాంతంలో వరద నీరు నిలిచిన నేపథ్యంలో ఆ ప్రాంతంలో పర్యటించి నీటిని తొలగించేలా అధికారులను ఆదేశించారు.పై నుండి వచ్చే వరద నీరు తో పాటు చెత్త చెదారం డ్రైన్ లలో పేరుకుపోవడం వల్ల నీరు నిలుస్తుందని వర్షాకాలం ముగిసేవరకు ఈప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని నీరు సాఫీగా వెళ్ళిపోవడానికి వీలుగా అవసరం మేరకు డ్రైన్ పై కప్పు తొలగించి చెత్తను తొలగించాలని ఈ పరిస్థితి పునరావృతం కాకుండా ఉండడానికి మురికి కాలువలు ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను, నరేందర్, ఏ ఈ రాగి శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- ఓబులాపూర్ సబ్ స్టేషన్లో 5ఎంవిఏ పిటిఆర్ ప్రారంభించిన డిఈ



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** విధి నిర్వహణలో విద్యుత్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై రాంబాబు అన్నారు. జాఫర్గడ్ మండల పరిధిలోని 33/11కేవి ఓబులాపూర్ విద్యుత్ ఉప కేంద్రంలో శుక్రవారం 5 ఎంవిఏ సామర్థ్యం కలిగిన అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ను డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై రాంబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని జాఫర్గడ్ మండలం ఓబులాపూర్ గ్రామంలో ఉన్న 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రంలో ఇంతకుముందు ఉన్న 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ కు అనుసంధానం గా మరో 5ఎంవిఏ సామర్థ్యంకలిగిన అదనపు పిటిఆర్ ఏర్పాటు చేశామని అన్నారు. దీనివల్ల ఓబులాపూర్ తో పాటు తమ్మడపల్లి(జి),ముగ్దుమ్ తండా పరిసర ప్రాంతాల్లో శాశ్వతంగా లో ఓల్టేజ్,ఓవర్లోడ్ సమస్యను నివారించామని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మునిసి పల్ కేంద్రంతో పాటు,డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతా ల్లో నిరంతరాయ సరఫరా ఇవ్వాలానే లక్ష్యంతో ముం దుకు వెళ్తున్నామని ఇప్పటివరకే విద్యుత్ సమస్యలు చాలా వరకు నివారించగలిగామని, ఇంకా పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈమధ్య మన బాధ్యత మరింత పెరిగిందని విద్యుత్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఆపరేషన్ ఘనపూర్ పి రణధీర్ రెడ్డి,ఏడిఈ, టిఆర్ఈ శ్రీధర్, ఏఈ జాఫర్గడ్ కే విశ్వసాహితీ, ఏఈ, టిఆర్ఈ కుమారస్వామి,సబ్ ఇంజనీర్ డి వరుణ్ , సిబ్బంది ఫోర్మెన్ ఆచారి,లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మారెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ గుర్రం కుమార్,బానోత్ వాసు ఆర్టిజన్ పిట్టల అశోక్, గుత్తేదార్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్‌లో చోరీ

**గూడూరు, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని నెక్కొండ రోడ్డులో గల వైన్స్‌లో బుధవారం చోరీ జరిగింది.వివరాల్లోకి వెళ్లగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం నెక్కొండ రోడ్డులో ఉన్న రిత్విక్ సాయి వైన్స్‌లో ఈనెల 24 రాత్రి వైన్స్ మూసి యజమాని ఇంటికి వెళ్లగా,25వ,తేదీ ఉదయం ఐదున్నర గంటలకు స్వీపర్ వచ్చి షాప్ తీసి క్లీనింగ్ చేస్తున్న క్రమంలో శోకాజులో పెట్టిన మద్యం బాటిల్స్ లేకపోవడంతో సిసి కెమెరాలు చూడగా అర్ధరాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వైన్స్ తూర్పు వైపున గల ద్వారం నుండి తలుపులు పగలగొట్టుకొని లోపలికి వచ్చి, రూపాయలు 1,68,700 విలువగల మద్యం బాటిల్స్ ను,మరియు 30000 విలువగల ల్యాప్ టాప్ ని దొంగిలించడం జరిగిందని తెలిపారు. మొత్తం దొంగలించిన ప్రాపర్టీ విలువ 1,98,700.ఇట్టి ఈ విషయంపై రిత్విక్ సాయి వైన్స్ ఓనర్ పూనెం ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై గిరిధర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కనకదుర్గ ఆలయంలో శ్రీ లలిత దేవి

## అవతారంలో దుర్గాదేవి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా ఐదవ రోజు శుక్రవారం శ్రీ లలిత దేవి అవతరంలో దుర్గాదేవి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, నిత్యహోమం,నిత్య పూర్ణాహుతి, కుంకుమార్చన తది తర పూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై లలిత దేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడి కంటి వరుణా చార్యులు, దేవలయ ధర్మకర్తల మండలి సభ్యులు రాజేశ్వర స్వామి, పండుగ బుచ్చయ్య, కనకయ్య స్వామి, భవానిమాల దీక్ష తీసుకున్న సభ్యులు పండుగ రాజేశ్వర్,పండుగ కనకయ్య, పర్శ రాజు,పండుగ రవి, పండుగ సత్తయ్య, పండుగ గణేష్, కుంట రమేష్, శ్రీపతి రాజు, మారపాక నాగరాజు,భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



**కడెం సెప్టెంబర్ 25(జనంసాక్షి):** కడెం మండలంలోని మాసాయిపేట్ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కె శివయ్య ఇటీవలే పదోన్నతి పై జిపి ఓగా మామడ మండలం న్యూ సాంగ్వి గ్రామానికి బదిలీ పై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం రోజున మాసాయిపేట్ గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రేషన్ షాప్ డీలర్ల సంఘం కడెం మండల అధ్యక్షుడు కె రాజేశ్వర్ గ్రామ మాజీ విడిసి అధ్యక్షుడు హైమద్ , వీడిసి అధ్యక్షుడు రత్నాల రాజేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శివయ్యకి పూలమాలలతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, గ్రామ పెద్ద మనుషులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



**గూడూరు, సెప్టెంబర్26 (జనంసాక్షి):** గూడూరు ప్రాజెక్ట్ పరిధిలోని మట్టేవాడ సెక్టార్‌లో సూపర్వైజర్ విజయ కుమారి ఆధ్వర్యంలో రైతు వేదికలో సెక్టార్లో ఉన్న అంగన్వాడి టీచర్లు అందరూ కలిసి తీరోక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వా టీచర్లు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం అభినందనీయం.. పట్టణసిఐ ప్రవీణ్ కుమార్



నిర్మల్ టౌన్,సెప్టెంబర్, 26(, జనంసాక్షి) పట్టణంలోని బెస్తవార్ పేట్ శ్రీగుట్ట వెంకటేశ్వర దుర్గామాత మండపం వద్ద ప్రతిరోజూ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అభినందనీయమని పట్టణ సి ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం దుర్గాదేవిని దర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ం.కాలనీ వాసులు,భవాని భక్తులు సంయుక్తంగా దుర్గామాత నవరాత్రుల సందర్భంగా ప్రతీ సంవత్సరం నిత్యాన్నదానం చేయడంతో ఆప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ నెలకొందని కొనియాడారు. ముఖ్యంగా యువకులు తొమ్మిది రోజుల పాటు భవాని మాలతో భక్తి శ్రద్ధలతో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, రాత్రి 10 గంటల వరకు భజన పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఈసందర్భంగా కాలనీవాసులు, భవాని భక్తులు సి ఐ ప్రవీణ్ కుమార్ ను శాలువా తో సన్మానించారు. ఈకార్యక్రమంలో అసంఘం అధ్యక్షుడు తోట రమేష్,ప్రధాన కార్యదర్శి గుమ్ముల అశోక్, కోశాధికారి తోట రవి, బోడ శ్రీనివాస్,,తోటరమేష్ ,రాజేష్,రంజిత్, పతికే రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై శిక్షణ



మహదేవపూర్: సెప్టెంబర్ 26 (జనంసాక్షి)' జెడ్పిటిసి .ఎంపీటీసీ. సర్పంచుల . స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పిఓ .ఏపీవో ఓపిఓలకు .శుక్రవారం రోజున మండల కేంద్రం లోని రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ మహదేవపూర్, పలిమెల, ఎంపీడీవోలు, రవీంద్రనాథ్. చల్ల ప్రకాష్ రెడ్డి . తాసిల్దార్ రామారావు అధ్యక్షతన నిర్వహించారు. రైతు వేదికలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో టి. వో .టి .లు .ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్థానిక సంస్థలఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఏలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియ పగడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం సూచనల మేరకు బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు ఉంటాయని పోలి కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లు పోలింగ్ నిర్వహణ తదితర అంశాలను మాస్టర్ ట్రైనర్లు సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారని ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు రవీంద్రనాథ్. ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి. తాసిల్దార్ రామారావు. ఎంపీ ఓ. ప్రసాద్. సూపరింటెంట్. శ్రీధర్ బాబు. పాల్గొన్నారు.

## రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా రవీందర్‌రెడ్డివెంకటేష్



బచ్చన్నపేట సెప్టెంబర్ 26 ( జనం సాక్షి): తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాపర్తి సోమయ్య. భూక్య చిందినాయక్ ఆధ్వర్యంలో బచ్చన్న పేట మండల అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా ఏడబోయిన రవీం దర్ రెడ్డి, కార్యదర్శిగా బెల్లంకొండ వెంకటేష్ ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా అధిక వర్షాల కారణంగా పత్తి, వరి పంటలు దెబ్బతినడం, పొలాల్లో నీరు నిల్వ ఉండడం, విత్తనాలుఎరువుల ఖర్చు వృథా కావడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పంటలపై వెంటనే పాంచనామా చేసి ఎకరాకు కనీసం ?25,000 పరిహారం ఇవ్వాలనిరైతు రుణాలను వడ్డీతో సహా ఒక సంవత్సరం వాయిదా వేయాలని రైతులకు కొత్త విత్తనాలు, ఎరువులు ఉచితంగా లేదా సబ్సిడీపై ఇవ్వాలని పత్తి కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని చెరువులు, కాలువల్లో నీరు తొలగించి మౌలిక వసతులు పునరుద్ధరించాలి.వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ కింద ప్రత్యేక పనులు కల్పించాలి.మండలంలో రిజర్వాయర్ నిర్మించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు

## దుర్గామాత వద్ద కుంకుమ పూజ



చెన్నారావుపేట, సెప్టెంబర్ 26 (జనం సాక్షి): మండల కేంద్ర లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజలో పాల్గొని దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంజుల, సంధ్య, విజయ, రమ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ అందరికి ఆదర్శం : సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



పాలకుర్తి, సెప్టెంబర్ 26(జనంసాక్షి) భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఐలమ్మ వారసులు వేర్వేరుగా ఐలమ్మ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగేశ్వర చారి అయిలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ అనాడు దేశముఖ్ను ఎదిరించి భూమి నాది, పండించిన పంట నాది అని పోరాడిన వీరనారి ఐలమ్మ అని చాటి చెప్పారు. ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పంట సాగు చేసిన సమయంలో దేశముఖ్. జాగీర్దార్లను ఎదిరించి. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఏళ్ల తరబడి కొనసాగిన తెలంగాణ పోరాటంలో చాకలి ఐలమ్మ పేరు వినని రోజు, ఉద్యమం లేదన్నారు. ఐలమ్మ వారసులను రాష్ట్ర ప్రభుత్వం సమున్నత రీతిలో గౌరవించు కోవాలన్నారు. ఆమెను స్మరిం చుకోవల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వర చారి. ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల యాకయ్య, ఆంజమ్మ, రఘు, శ్రావన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని సత్యనారాయణ, మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల, పోగు శ్రీనివాస్, జల్గం కుమారస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాచెర్ల ఎల్లయ్య, సీపీఎం జిల్లా నాయకుడు సింగారపు రమేష్ మండల కార్యదర్శి మాచెర్ల సారయ్య, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మదార్, బీజేపీ నాయకులు మారం రవికుమార్, వేల్పుల దేవరాజ్. తదితరులు ఉన్నారు.

## తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ



ఏటూరునాగారం,సెప్టెంబర్ 26(జనంసాక్షి).తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ తెలంగాణ వీర వనిత అని ,ధైర్య శాలి ఐలమ్మ అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులను ఎదుర్కొన్నదనీ నిజాం పాలన, విస్నూరు దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు.తాను చేసిన ఆనాటి ఉద్యమమే, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందనీ, ఆ తర్వాత మలి దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యింది అని ఐలమ్మ స్ఫూర్తి తోనే మాజీ సీఎం కెసిఆర్ తెలంగాణ సాధించారనీ పేర్కొన్నారు. పరిపాలనలో ఉద్యమ స్ఫూర్తిని పాటిస్తు ఉండడం వల్లనే తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా మారిందనీ,ఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించే విధంగా చర్య చూపిన మాజీ సీఎం కెసిఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏటూరు నాగారం రజక సంఘం అధ్యక్షులు పర్వతాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు కుదురుపాక రాజేష్, పర్వతాల రమేష్, కోశాధికారి పర్వతాల కుమార స్వామి, కార్యవర్గ సభ్యులు పర్వతాల భిక్షపతి, పర్వతాల శ్రీను, పర్వతాల ఎల్లయ్య, పర్వతాల రమేష్ (పెద్దోడు ), వడ్డేపల్లి హరీష్, కుదురుపాక ప్రవీణ్, పర్వతాల రాంబాబు, ప్రచార కార్యదర్శులు పర్వతాల విష్ణు సూర్యవర్ధన్, కుమ్మరి కుంట్ల సతీష్, పర్వతాల రవి, గౌరవ సలహాదారులు పర్వతాల నర్సయ్య, పర్వతాల సమ్మయ్య, పర్వతాల పోషాలు, పర్వతాల సమ్మయ్య, పర్వతాల అన్వేష్, కుదురుపాక గిరిబాబు, మాదారపు నాగేష్, మహిళలు పర్వతాల లక్ష్మి, పద్మ, రేణుక, దివ్య, ఉషారాణి, మమత, జానకి, కుదురుపాక ధనమ్మ, జయమ్మ, సౌమ్య, మడిగేల కొమురమ్మ, బీఆరెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్, కాకులమర్రి భాస్కర్ రావు, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, గండేపల్లి నర్సయ్య, మాదరి రామయ్య, కోమిరే చంద్రమౌళి, కూనూరు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

### పోరాటయోధురాలి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం



ఆత్మకూరు, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలు ఆత్మకూర్ రజక సంఘం అధ్యక్షుడు పాయిరాల సుగ్రీవ్ అన్నారు.ఆత్మకూర్ మండల కేంద్రంలో స్థానికంగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలకు వృద్ధులకు పండ్లు స్వీట్లు పంచిపెట్టార ఁఈ సందర్భంగా పాయిరాల సుగ్రీవ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. ఆమె సామాన్య వర్గానికి చెందినప్పటికీ, సామాజిక అసమానతలకు, భూ దోపిడీకి, జమీందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారు. ఆమె ధైర్యం, పట్టుదల మనందరికీ ఆదర్శం కావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల పెద్దమనుషులు రాసమ్మల రాము రాసమల రాజు, రాసమల్ల నరేందర్, రజక సంఘం ఉపాధ్యక్షుడు పరికరాల రాము, కోశాధికారి దేవేందర్, రజక సంఘం సభ్యులు ఉప్పులసురేష్, పొదిల సుదర్శన్, ఉప్పుల శీను ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బ్లాక్ బెల్ట్- 5డాన్ సాధించిన రాజ్ కుమార్

తొర్రూరు ,సెప్టెంబర్ 26 (జనం సాక్షి) పాలకుర్తి మండల కేంద్రము లోని బషారత్ గార్డెన్స్ లో గురు షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈశిక్షణా శిబిరం లో తొర్రూరు పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రాయపురం రాజ్ కుమార్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభను చాటడంతో పాటు కరాటే బ్లాక్ బెల్ట్ –5డాన్ సాధించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభావంతులైన వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈసందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తనకు సినీ నటుడు, సీనియర్ కరాటే మాస్టర్ సుమన్ గారి చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ –5 డాన్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. తొర్రూరు పట్టణంలో చాలా మంది కి కరాటే లో శిక్షణ అందిస్తానని తెలిపారు.

# లంబాడీలకు ఎస్టీల జాబితా నుంచి తొలగించాలి

- **ఆదివాసి సేన నాయకులు పోలేబోయిన ఆదినారాయణ**

**మంగపేట సెప్టెంబర్ 26(జనంసాక్షి):** లంబాడీలకు ఎస్టీల జాబితా నుంచి తొలగించాలి అని ఆదివాసి సేన నాయకులు పోలేబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో ఆదివాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పోదెం రవీందర్ హాజరయ్యారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాడు 26 జనవరి 1950 రోజున తెలంగాణ ప్రాంతంలోని ఆదివాసి 9 తెగలను (కోయ, నాయక్ పోడు, చెంచు, హిల్ రెడ్డి, గోండు, తోటి, కొలామ్, పరదాన్, మన్నెవార్) ఆర్టికల్ 342 లో చేర్చుతూ మైదాన ప్రాంతంలో 4శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వంద శాతం రిజర్వేషన్ కల్పిస్తూ గిరిజనులుగా గుర్తించటం జరిగింది అని వారు వెల్లడించారు. తర్వాత 1976లో లోకూర్ కమిషన్ ప్రకారం ఎలాంటి ఆదిమ తెగల లక్షణాలు లేనటువంటి లంబాడాలను బి,సి,డి లో నుంచి ఎస్టీ జాబితాలోకి 2 శాతం ఉన్న లంబాడీలను డి నోటిఫైడ్ ట్రైబల్ గా (డిఎన్టి) విద్య అవకాశాల నిమిత్తం కలిపినప్పటి నుంచి అసలైన ఆదివాసులకు చెందాల్సిన విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ లబ్ధి ఆదివాసీలకు అందకుం డా అక్రమంగా దొడ్డి దారిన కలిపినటువంటి లంబాడ సోదరులే దోచుకు పోతున్నారు అనే ఉద్దేశంతో మన ఆదివాసి నాయకులైనటువంటి ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావు లు లంబాడీలు



ఎస్టీలు కాదు అని వీరిని కలిపిన ప్రక్రియ సరియైనది కాదని వీరిని 342 ఆర్టికల్ ప్రకారం ఎస్టీ జాబితాలో చేర్చలేదని ఎస్టీ జాబితా నుండి లంబాడీల ఎస్టి హెూదా రద్దు చేయాలని సుప్రీంకోర్టులో కేసు వేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేయడం జరిగింది. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీలను ఏ విధంగా ఎస్టి లిస్టులో చేర్చారో దానికి సంబంధించిన అప్పటి (ఎమర్జెన్సీలో) టిఎసి తీర్మానాన్ని కేంద్రానికి పంపిన గవర్నర్ ఉత్తర్వులు కేంద్ర టిఎసి తీర్మానాన్ని లోక్ సభ, రాజ్యసభ తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ముందర ప్రవేశపెట్టాలని ఇరు ప్రభుత్వాలను కోరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పోదెం నాగేష్, తుడుం దెబ్బ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కాక శేఖర్, పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి

- **కమాండెంట్ డి శివప్రసాద్ రెడ్డి**

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** చాకలి ఐలమ్మ వంటి వీరవనిత యొక్క ధైర్యసాహసాలు నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని మామునూర్ నాలుగో బెటాలియన్ కమాండెంట్ డి శివప్రసాద్ రెడ్డి అన్నారు. నగరంలోని మామునూర్ నాలుగో బెటాలియన్ ఆవరణలో చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమాండెంట్ డి శివప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఐలమ్మ నేటి తెలంగాణాలోని విసునూరు గ్రామానికి దగ్గరలో ఉన్న పాలకుర్తి గ్రామానికి చెందినది. ఐలమ్మకు ఇదే గ్రామానికి చెందిన నర్సయ్యతో 14 సంవత్సరాల వయస్సులో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు. ఆ కాలంలో తెలంగాణాలోని గ్రామాలు దేశ్ ముఖ్ ల పాలనలో ఉండేవి. పాలకుర్తి గ్రామం కూడా




విసునూరు రామచంద్రారెడ్డి అనే దేశముఖ్ ఆధీనంలోనే ఉండేది. దేశ్ ముఖ్ ల ఆగడాలకు అంతు ఉండేది కాదు. ఇతను ఐలమ్మ సాగుచేస్తున్న పొలం తనదని దొంగ పత్రాలు తయారుచేసి పొలం స్వాధీనం చేసుకొనటానికి రజాకార్లతో కలసి వస్తాడు. కానీ ఐలమ్మ జనం సాయంతో తిప్పికొడుతుంది. స్వాతంత్ర్యానంతరం ఐలమ్మకు స్వాతంత్ర్య సమర యోధుల పింఛను కూడా రాలేదు ఆకాలంలో ఏ నాయకుడూ పట్టించుకోలేదు. అవసాన దశలో పేదరికంతో బాధ పడింది. మనుమరాలి ఇంట్లో శేష జీవితం గడిపింది. వీరనారి ఐలమ్మ 1985 సెప్టెంబర్ 10న చనిపోయిందని తెలియజేశారు. చాకలి ఐలమ్మ వంటి వీరవనిత యొక్క ధైర్యసాహసాలు నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ కృష్ణ ప్రసాద్, రాజ్ కుమార్, కృష్ణ, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిది

- **జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ బ్యూరో,సెప్టెంబర్ 26(జనంసాక్షి):** చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరు వలేనిదని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు.నాటి కాలంలోనే దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలనకు పాటుపడిన గొప్ప మహిళ అని తెలిపారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని అకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం ప్రజలు తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,రజక సంఘం అధ్యక్షులు సట్ల నర్సయ్య, శంకర్,సంఘాల నాయకులు,ఇతర అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ రూరల్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** నిర్మల్ పట్టణ శివా రులో గల నందిగుండం దుర్గామాత ఆలయాన్ని శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కే.శ్రీహరి రావు



దర్శిం చుకున్నారు.ఆలయంలో కొలువుదీరిన అమ్మవారికి ఆయన ప్రత్యే క పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పూజారులు తీర్థప్రసాదాలను అందజేశారు.అంతకుముందు ఆలయానికి చేరుకున్న శ్రీహరి రావు తోపాటు నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ తదిత రులకు ఆలయ నిర్వాహకులు కొండాజి వెంకటాచారి,లక్కడి జగ న్మోహన్ రెడ్డి,పూదరి నరహరి తదితరులు స్వాగతం పలికి శాలు వాతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇక్కడ ఆలయంలో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం పట్ల నిర్వాహకులను అభినందించారు.ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు అడప శ్రీకాంత్, పూదరి అరవింద్ తదితరులు ఉన్నారు.

# ఛాయచిత్ర పోటీలో అవార్డుకు ఎంపికైన ఛాయా చిత్రకారుడు పంతకాని రాజు

**మహదేవపూర్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** ఛాయ చిత్ర పోటీలో అవార్డుకు ఎంపికైన ఛాయా చిత్రకారుడుపంతకానిరాజుకు అరుదైన గౌరవందక్కింది. ఈనెల 27న హైదరాబాదులో అవార్డు అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్వహిం చిన ఛాయా చిత్రకారుడు పంటకాన్ని రాజు సాంస్కృతి సాంప్రదాయ వారసత్వ సంపదనే అంశంపై తీసిన చిత్రాన్ని ఉత్తమ ఛాయాచిత్రంగా పర్యాటక శాఖ ఎంపిక చేసింది, సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారంరోజు హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్పారామం సాంప్రదాయవేదిక నందుఅవార్డు అందజేయడం జరుగుతుం మాది పూర్ మండలకేంద్రానికి చెందిన ఛాయాచిత్ర కారుడు పంతకాని అన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**తొర్రూరు , సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో 5వ రోజు అట్ల బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ తీరొక్క పూలతో బతుకమ్మలు తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండగ అని,రకరకాల పువ్వులతో ఈ తొమ్మిది రోజులు పాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమే అని తెలిపారు.విజేతలకు ప్రథమ, ద్వితీయ, ద్వితీయ బహుమతులను అందజేశారు.ఈ బతుకమ్మ సంబరాలలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కుందూరు రాజేందర్ రెడ్డి,జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద,పిడిజి లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు,జిఎంపి కో ఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, కూల్ గ్యాట్ డాక్టర్ కిరణ్ కుమార్, డిస్ట్రిక్ట్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న,రీజియన్ చైర్మన్ దామెర సరేష్,పిఆర్ సి తమ్మెర విశ్వేశ్వరరావు,రీజియన్ సెక్రెటరీ తంగేళ్లపల్లి వెంకటేశ్వర్లు,క్లబ్ సెక్రెటరీ ముదుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్స్ అనుమాండ్ల మోహన్ రెడ్డి,మాదారపు వేణుగోపాల్, క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ నాళ్ళ కృష్ణమూర్తి,సెకండ్ వైస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల రమేష్,క్లబ్ ఫాస్ట్ సెక్రెటరీ తమ్మీ రమేష్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, క్లబ్ జాయింట్ ట్రెజరర్ రమణారెడ్డి, డా.రాజు,క్లబ్ సభ్యులు డాక్టర్ సునీల్, క్లబ్ మహిళా సభ్యులు,సేవా తరుణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన రేవూరి రణధీర్ రెడ్డి

**ఆత్మకూర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** ఆత్మకూరు గ్రామానికి చెందిన సముద్రాల సురేష్ విలేఖరి తల్లి అయినా సముద్రాల సుగుణ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా రణధీర్ రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో రణధీర రెడ్డి వెంట రేవూరి జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆత్మకూర్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మంగరాజు, యూత్ నాయకులు గోవిందు, అఖిల్ కంది కమలాకర్ రెడ్డి,ఉప్పుగళ్ల రాజిరెడ్డి,దురిశెట్టి శ్రవణ్ కుమార్,సభ్యులు పాల్గొన్నారు.



# ఈజీఎస్‌లో అక్రమాలకు చోటివ్వద్దు

- డీఆర్డీఏ ఏపీడీ చంద్రశేఖర్



**పాలకుర్తి, సెప్టెంబరు 26 (జనంసాక్షి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో ఎక్కడ అక్రమాలకు చోటు లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని డీఆర్డీఏ ఏపీడీ చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పథకం 17 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ నిర్వహించగా, ముఖ్యఅతిదిగా చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో 2024 ఏప్రిల్, 1, నుంచి 2025 మార్చి 31 వరకు చేపట్టిన పనులకు ఖర్చు చేసిన నిధుల వివరాలను సభలో వివరించినట్లు తెలిపారు. రూ. 737,81725 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు కూలీలకు రూ. 710,88656 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. అంతే కాకుండా సామాగ్రి కొనుగోలు చేసినందుకు రూ. 26,93,65 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. సీసీరోడ్డు చేసిన పనులకు ఖర్చు రూ. 10,38,41683, కోట్లు ఈ నెల 15 నుంచి 26 వరకు సామాజిక తనిఖీ గ్రామాల వారిగా చేపట్టామని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈసీలు పనుల్లో నిర్లక్ష్యానికి పాల్పడినందుకు రూ.53,222 వేలు ఫైన్ వేసినట్లు తెలిపారు. ఈజీఎస్ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఆయన సూచించారు. చిన్న పొరపాట్లు కూడా చేయ కూడదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు. జాబ్ కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో వారికి జాబ్ కార్డులిచ్చి పనులు చూపాలని మండల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ కేశన్న, జిల్లా విజిలెన్స్ అధికారి సంధ్యారాణి, క్వాలిటీ కంట్రోల్ అధికారి రాజ వర్ధన్‌రెడ్డి, ప్రణయ్, టీఏలు కొంతన్న, యాకూబ్. పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న యువకుడు

## అరెస్ట్ ఎస్ఐ సుధాకర్

**టేకుమట్ల సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** ప్రభుత్వ నిషేధిత గంజాయి తో ఒక్క వ్యక్తి టేకుమట్లకి వస్తున్నాడు అనే సమాచారం మేరకు 25.09.2025 ఉదయం 11:30 ప్రాంతాల్లో ఎస్సై దాసరి సుధాకర్ తన సిబ్బందితో రామకృష్ణాపూర్ టీ గ్రామ శివారులో మాటువేసి వుండగా చిట్యాల వైపునుండి వస్తూ పోలీసు వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా ఎస్ఐ సుధాకర్ పట్టుకొని విచారించగా తన పేరు బొమ్మ రాజేంద్రప్రసాద్ తండ్రి: రాజు, వయసు:23 సం.లు, కులం: గౌడ్, వృత్తి:స్టూడెంట్(డిగ్రీ ఫైనల్ ఇయర్), (గ్రామం:రామకృష్ణాపూర్ టీ, మండలం: టేకుమట్ల, జిల్లా: జయశంకర్ భూపాలపల్లి అని చెప్పినాడు. అట్టి వ్యక్తి ని ఎస్సై విచారించగా అతడు హన్మకొండ లో ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నా అని, అక్కడ జాయిన్ అయినప్పటి నుండి స్నేహితుల ద్వారా గంజా తాగడం అలవాటు అయినదని, ఈ క్రమములో నేను గంజాయి తాగడమే కాక నేను గంజాయి తాగే వారికి అమ్మే వాడిని. హైదరాబాద్ లోని దూలపేట ఏరియా లో గంజాయి తక్కువ దరకు దొరుకుతుది అని తెలిసి, తక్కువ దరకు, మా ఊరి చుట్టూ పక్కల యువతకు కూడా గంజాయి అలవాటు చేసి, వారికి అమ్మి డబ్బు సంపాదిస్తున్నాను అని ఈ రోజు గంజాయి తీసుకొని మా గ్రామం రామకృష్ణాపూర్(టీ) కి వస్తుంటే మీరు పట్టుకున్నారు అని తెలిపాడు. అతని వద్ద ఒక్క ఫోన్ మరియు 1.15. కిలో పావు గంజాయి స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి ఈ రోజు 26.9.2025 నాడు రిమాండ్ కు పంపించామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు ఇటువంటి చట్టరీత్య పనులు ఎవరు చేసినా ఉపేక్షించలేదని ఎస్ఐ సుధాకర్ తెలియజేశారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**నల్లబెల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో నల్లబెల్లి రజక సంఘం అధ్యక్షుడు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ ముప్పు కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అతను మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షుడు నాగెల్లి మొగిలి, బీజేపి జిల్లా కార్యదర్శి తడక అశోక్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు గోనెల నరహరి, నాయకులు క్యాతం మొగిలి, వైనాలా సార మల్లయ్య, శంకర్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాల వేగుచుక్క చాకలి ఐలమ్మ

- నెక్కొండలో ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**నెక్కొంద,సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవాల వేగుచుక్క చాకలి ఐలమ్మ అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కొనియాడారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలకేంద్రంలోని హైస్కూల్ సెంటర్లో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం సాగుతున్న పోరాటంలో ఐలమ్మ సైతం తనవంతు పాత్ర పోషించి చరిత్రలో నిలిచిపోయిందని కొనియాడారు. దొరలు, దేశ్‌ముఖ్ లు, పటేల్, పట్వారీల ఆగడాలను ఎదుర్కొని పోరాటం చేసిన వీరవనిత అని అన్నారు. విస్నూర్ రామచంద్రారెడ్డి పంపిన గుండాలను రోకలి బండ చేతపట్టి తరిమికొట్టిందని గుర్తు చేశారు. ఆనాడు భూపోరాటంలో,తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలిచిన చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రజకుల కోరిక మేరకు రజకుల ఆరాధ్య దైవం మడేలు మాచయ్య గుడి నిర్మాణం కోసం దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుండి రూ.10 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఐలమ్మ విగ్రహదాత చల్ల రఘోత్తం రెడ్డి, రెయిలింగ్ దాత తాటిపెల్లి శివ కుమార్ ను పలువురు ప్రశంసించారు. అనంతరం పొట్లపల్లి శిరీష సురేష్ ఆధ్వర్యంలో మహా అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు రావుల హరీష్ రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, తహసీల్దార్ వేముల రాజ్ కుమార్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, డాక్టర్ పులి అనిల్, రజక సంఘం అధ్యక్షులు రామారపు వీరస్వామి, లక్ష్మీ నారాయణ,ఈఓ సదానందం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, హరి ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, నాయకులు ఈదునూరి వెంకన్న, కులస్తులు రామారపు శిరీషరాము, రాము, బొడ్డుపెల్లి రాజు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన మందులను దహనం చేసినందుకు పెనాల్టీ

- మెడికల్ ఏజెన్సీ కి రూ.25 వేల జరిమానా



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** కాలం చెల్లిన మందుల (మెడిసిన్స్) ను దహనం చేస్తున్న మెడికల్ ఏజెన్సీ కి రూ.25 వేలు పెనాల్టీ విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజారెడ్డి తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శుక్రవారం బల్దియా పరిధి 28 వ డివిజన్ సంతోషి మాత కాలనీ ప్రాంతం లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆకస్మిక పర్యటన చేస్తున్న తరుణం లో కాలం చెల్లిన (గడువు తీరిన మెడిసిన్స్)ను హిందుస్థాన్ ఏజెన్సీ కి చెందిన సిబ్బంది దహనం చేయడం గమనించిన కమిషనర్ వారిని విచారించగా గడువు తీరిన మెడిసిన్స్ ను దహనం చేస్తున్నట్లు సదరు యాజమాన్యం తెలిపిన క్రమం లో సదరు మెడికల్ ఏజెన్సీ కి జరిమానా విధించాలని కమిషనర్ ఆదేశించిన మేరకు ప్రజల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా రూ.25 వేలు జరిమానా విధించడం జరిగిందని, నగరం లోని మెడికల్ ఏజెన్సీ లు మెడికల్ షాపు నిర్వాహకులు గడువు తీరిన మెడిసిన్స్ తమ వద్ద నిల్వ ఉంటే సదరు కంపెనీకి తిరిగి అందజేయాలని, వాటిని కాల్చడం (మండిన్చడం) వల్ల పర్యావరణానికి విఘాతం కలగడం తో పాటు వాటి నుండి వచ్చే కాలుష్య కారకాలు మనుషుల ఆరోగ్యం పై పెను ప్రభావాన్ని చూపుతాయని కావున మెడికల్ ఏజెన్సీ దారులు బల్దియా కు సహకరించాలని ఈ సందర్భం ఆయన నిర్వాహకులను కోరారు.

# పనుల్లో నాణ్యత పాటిస్తేనే బిల్లుల చెల్లింపు

- 24,25,28,34,35,36 డివిజన్ లలో అభివృద్ధి పనుల పరిశీలన...

**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపు జరుగుతుందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం గ్రేటర్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులు పూర్తయిన నేపథ్యంలో వాటికి బిల్లుల చెల్లింపుల కోసం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 24 వ డివిజన్ లో,వార్డ ఆఫీస్ వద్ద, 25వ డి మార్ట్ ప్రాంతాల్లో , 28 వ డివిజన్ సంతోషిమాతా గుడి వద్ద, 34వ ,35వ డివిజన్ శివనగర్, 36 డివిజన్ చింతల్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డ్రైన్ లు, రోడ్ల నిర్మిత సంబంధ పనుల ప్రమాణాలను ఎం బి బుక్ ల ప్రామాణికం గా కొలతలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్ బాబు, ఏఈ హబీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# నమ్ముకున్న కార్యకర్త కుటుంబాలకు

## అండగా ఉంటాం

- కాంగ్రెస్ యువ నాయకుడు ఇమ్మానియేల్ రాజ్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** నమ్ముకున్న కార్యకర్తల కుటుంబాలను ఎల్లప్పుడూ అన్ని విధాల అండగా ఉంటామని స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిర తనయుడు, యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ అన్నారు. చిల్పూర్ మండలం నస్కల్ గ్రామంలో టైఫా యిడ్ జ్వరంతో బాధపడుతున్న చిల్పూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చాగంటి మణిని శుక్రవారం ఇమ్మానియేల్ రాజ్ పరామర్శించి బాగోగు లు తెలుసుకున్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వేలేరుమండలంలోని పీచర గ్రామంలో మాజీజ డ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు తల్లి సక్కుబాయి ఇటీవల మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సింగపురం ఇందిరా కుమారుడు, యువ నాయకుడు సింగపురం ఇమాన్యుల్ రాజ్ శుక్రవారం మృతురాలిఇంటిని సందర్శించి సక్కుబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల కోఆర్డినేటర్ కొత్తపల్లి భిక్షపతి , జనగాం జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ సింగపురం నాగయ్య , స్టేషన్ ఘనపూర్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షు డు సింగపురం దయాకర్, వేలేరు మండల ఉపాధ్యక్షు డు పెద్ది నగేష్ , కరుణాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణ

## చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ రూరల్,సెప్టెంబర్26(జనంసాక్షి):** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మామడ మండల కేంద్రంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొమురం భీం విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు,బాపు రెడ్డి,సాహెబ్ రావ్,నవీన్, ముత్యం రెడ్డి తో పాటు మండల బీజేపీ నాయకులు,కార్యకర్తలు యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు





**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 26(జనంసాక్షి) :** వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంఘ నాయకులతో కలసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం ఎప్పటికీ మర్చిపోలేనిదని, ఆమె ధైర్యసాహసాలు, సమానత్వం కోసం చేసిన త్యాగాలు నేటి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం సర్దార్ సింగ్, మణికంట రజక సంఘం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహణ కమిటి అధ్యక్షుడు నగరపు రమేష్, ఉపాధ్యక్షుడు పరికిరాల రవి, ప్రధాన కార్యదర్శి చాపర్తి రాజు, కోశాధికారి ఎన్నిండ్ల మహేందర్, రజక సంఘం మహిళ అధ్యక్షురాలు బండి అరుణ, సహాయ కార్యదర్శి గూడెళ్లి ఓదెలు, కొత్త పెల్లి దయాకర్, సలహాదారులు నేరెళ్ళ శంకర్, జాలిగం శ్రీనివాస్, కమిటి సభ్యులు పావురాల బిక్షపతి, వద్దేపల్లి సారంగపాణి నాంపెల్లి స్వామి, వైనాల సదానందం, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సాదులు, కుమారస్వామి, ప్రతాప్, నాల్గోవ తరగతుల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

**మంగపేట సెప్టెంబర్ 26(జనంసాక్షి) :** రజక సంఘం మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూతలకంటి రాజు, లొంక రాజు కలసి వారు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రజక సంఘం మండలశాఖ కమిటీ సభ్యులు, రజక కులస్తులు పాల్గొన్నారు.

**కాటారం, సెప్టెంబర్ 26 : (జనం సాక్షి):** కాటారం మండల కేంద్రమైన గారేపల్లి లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జయంతి సందర్భంగా మండల రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పైడాకుల మహేందర్, పున్నం రాజయ్య, రాజు, శంకర్, సమ్మయ్య లతోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్ పాల్గొన్నారు.

## జంగల్‌ను ఖతం పట్టిస్తున్నరు!

ఎట్లంటే సోవ మంచి ఆయితం ఉండే జాగలు, ఆటర్ పాల్లు, పెద్ద పెద్ద అగులు, పాత ఇచ్చంత్రం అన్పించే బిల్డింగులు, డ్యాంలు, పూల్లులు, ఇంక ఓల్లు రాని జాగలల్ల పోయ్ ఎంజాయ్ అనుకుంట ఒర్రుకుంట మస్తు కల్లు తాక్కుంట ఎంబడి తెచ్చుకున్న పలారం, బిర్యానీ పుడలు, లేకుంటే ఓటల్ల అండి తెచ్చిన చియ్యల కూర బువ్వ తిన్కుంట అంత ఆగం ఆగం చేస్తున్నరు. మల్ల తిన్నంక గకల్లు సీసలు, అబుల్కాలు, పలారం ప్యాకెట్లు, బిర్యాని బొక్కలు, అన్ని జంగల్ల, లేకుంటే ఆగులల్ల పడేస్తున్నరు. అల్లు పారేసిన ఆ అబుల్కాలను, ఇస్తార్లల్ల మిగిలిన పలారం, అబుల్కాలల్ల ఉన్న కాట్ కసర్ తిండి తిని జంగళ్ల ఉన్న పిట్టలు, ఉడతలు అట్లనే వేరే జీవ రాసులు తిని అవిగుడ కరాబ్ ఔతున్నయ్. గంతే కాదు అప్పడ్దాక ఎంతో సోవ ఉన్న మనం సూసే ఆ మంచి జాగలు ఇకారం ఇకారమ్ ఔతున్నయ్. కనీ ఓల్లు పట్టించుకుంటలేరు. మరి గిట్లైతే ఎట్ల? జంగల్, ఇంక పర్యాటకంను ఖరాబ్ చేసే గ గలీజ్ దంధల్ని పక్కకు పెట్టి మన ఎడ్లపురంలో గప్పుడు ఉన్న సోవైన అందాలను మనం తెచ్చుకోల, గంతే కాదు అవ్వి కాపాడుకోల మరి గప్పుడే మన జిల్లా సోవ ముందటి తీరంగా కన్పిస్తది. లేకుంటే అంతా సత్యనాస్ ఐతది. మరి అదంతా మన షేతుల్నే ఉన్నది.

### స్థానిక ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు సూర్య నారాయణ, మధు సుధన్, రాజేష్ కుమార్, రవీందర్, శ్రీకాంత్, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్, సతీష్, మహేందర్, మధు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లింగాపురం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** మండలంలోని లింగాపురం గ్రామంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులుగా వేములపల్లి కుమారస్వామి చిన్న, ఉపాధ్యక్షులుగా అజ్మీర మోహన్, తిక్క హరీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేరుగు శంకర్ లింగం, ప్రధాన కార్యదర్శిగా గోపతి ఎల్లయ్య, అధికార ప్రతినిధిగా ముత్యాల రంజిత్, కార్యదర్శిగా మూగల కమలాకర్, కోశాధికారిగా నిమ్మరబోయిన వీరయ్య, కార్యవర్గ సభ్యులుగా బొంత బిక్షపతి, మూటిక అయిలయ్య, అమ్మిరెడ్డి లింగారెడ్డి, అల్లెపు బిక్షపతి, తప్పెట నరసయ్య, గుగులోతు బద్రు, వెంగల దాసు వీరస్వామి, పాతు సుధాకర్, తిక్క రవిలను నియమించినట్లు ప్రకటించారు.



## స్వప్న మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విజయవంతం



**నిర్మల్ రూరల్,సెప్టెంబర్26(జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలోని స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విజయవంతంగా నిర్వహించారు.వివరాల్లోకి వెళితే సోన్ మండలం గంజాల్ కు చెందిన ముత్యం అనే వ్యక్తి సెప్టెంబర్ ఒకటవ తేదీన తీవ్రమైన తలనొప్పి,వాంతులు,మెదడు నరాలు లాగడం,తల తిప్పడం వంటి లక్షణాలతో జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ న్యూరో హాస్పిటల్లో చికిత్స కొరకు చేరారు.అడ్మిట్ అయి నాలుగు రోజుల తర్వాత అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగింది.ఎమ్మారై బ్రెయిన్ స్కానింగ్ తీయించగా తీవ్రమైన రక్తస్రావం, మెదడువాపు ఉండడంతో స్వప్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలోని న్యూరో సర్జన్ సచిన్ బీరదర్‌ను సంప్రదించగా,ఆయన పరీక్షించి వెంటనే ఎమర్జెన్సీ ఆపరేషన్ (క్రానియోటోమి చేయాల్సిందిగా సూచించారు. పేషంట్ కుటుంబ సభ్యులు ఆపరేషన్ కు ఒప్పుకోవడంతో గురువారం రాత్రి 12 గంటల నుండి శుక్రవారం ఉదయం 5 గంటల వరకు సర్జరీ నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం అత్యంత క్రిటికల్ కండిషన్లో వెంటిలేటర్ సహాయంతో పేషెంట్‌కు నాలుగు రోజులు చికిత్సను అందించి,ఐదవరోజు వెంటిలేటర్ ను తొలగించి,సాధారణ పరిస్థితికి తీసుకువచ్చారు.ఇటువంటి క్రిటికల్ మెదడు ఆపరేషన్లు హైదరాబాద్ వంటి పెద్ద నగరాలలో జరుగుతున్నప్పటికీ,నిర్మల్ పట్టణంలోని స్వప్న ఆసుపత్రిలో నిర్వహించడం,అందులో ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ శశికాంత్ తెలిపారు.అదేవిధంగా కిడ్నీ, వెన్నుపూస,చిన్న పిల్లలకు సంబంధించిన సర్జరీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.న్యూరో సర్జరీకి సంబంధించిన సర్జరీలతో పాటు వివిధ సర్జరీలు స్వప్న ఆస్పత్రిలో దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నట్లు ఆయన తెలిపారు.శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినందుకు పేషెంట్ ముత్యం కుటుంబ సభ్యులు డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సర్జరీలో క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రాహుల్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



నిర్మల్ రూరల్, సెప్టెంబర్26 (జనం సాక్షి)స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో విధులు నిర్వహించబోవు అధికారులకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి అధికారి తమ విధులకు సంబంధించి పూర్తి వివరాలపై తప్పనిసరి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం ఆయా అధికారులకు కేటాయించిన విధులను నిర్వర్తించి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈవో గోవింద్,డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇంటి గోడ

**ములుగు/వెంకటాపూర్,సెప్టెంబర్26(జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ముదాం రవి ఇంటి గోడ కూలిపోయింది. బాధితుడు రవి తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 10 గంటల సమయంలో భార్య రజితతో పాటు ఇంట్లోనే ఉన్నానని ఇంటి గోడ బయట వైపు కూలడంతో భారీ ప్రమాదం తప్పిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని వేడుకున్నారు. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలియజేశారు.

# ప్రయాణం.. నరకయాతన

- గుంతల రోడ్డుతో ప్రయాణికుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు, నాయకులు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** మండలంలోని మేడపల్లి రాంపూర్ జంట గ్రామాలకు వెళ్లాలంటే ప్రయాణం నరకయాతనగా మారింది. రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న అటు నాయకులు గానీ ఇటు అధికారులు గానీ ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటుకాలపల్లి క్రాస్ జాతీయ రహదారి 365 నుండి నర్సింగాపురం మీదుగా మేడపల్లి రాంపూర్ జంట గ్రామాలతో పాటు ఆసరెల్లి, కొండాపూర్, గొల్లపల్లె గ్రామాలకు వెళ్లాలంటే ప్రధాన రహదారి ఇదే. అలాంటి రహదారి పొడవున గుంతలు ఏర్పడి రోడ్డు అధ్వానంగా తయారైందని గ్రామస్తులు అంటున్నారు. ఈ దారి గుండా ప్రయాణం చేసినప్పుడు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దసరా పండుగకు సొంత గ్రామాలకు వచ్చే ప్రజలు ఈ దారి గుండా ఎలా వస్తారని నాయకులను గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### ఐలమ్మ జయంతి పట్ల నిర్లక్ష్యం వహించిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 26 ( జనం సాక్షి) :** వీరనారి చాకలి ఐలమ్మ జయంతిసందర్భంగా ఐలమ్మ జయంతి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మున్సిపల్ కమిషనర్ పై జిల్లాకలెక్టర్ చర్యలు తీసుకోవాలని రజక సంఘం జిల్లా నాయకుడు పొన్న శ్రీనివాస్, కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన స్టేషన్ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్ పైన జిల్లా కలెక్టర్ వెంటనే న్యాయవిచారణ జరిపించి అతనిపై చర్యలు తీసుకోవాలని స్టేషన్ఘన్పూర్ రజక సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కి చాకలి ఐలమ్మ అంటే చిన్న చూపు చూస్తున్నారని, మొన్న జరిగిన వర్ధంతి కార్యక్రమం కూడా కమిషనర్ చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించలేదని, కనీసం కార్యాలయంలో కూడా నివాళులర్పించలేదని తెలిపారు.

# విజేందర్ మరణం ఏఐటీయూసీకి తీరని లోటు

- ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ రమేష్
- విజేందర్ భౌతిక కాయాన్ని కొమురయ్య భవన్లో సందర్శించిన నాయకులు
- కడసారి చూపు కోసం వచ్చిన కార్మికులు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** నిన్న గుండెపోటుతో అకాల మరణం చెందిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ మరణం పార్టీకి, ఏఐటీయూసీ కి తీరని లోటు అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ కొనియాడారు. శుక్రవారం విజేందర్ భౌతిక కాయాన్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమరయ్య భవన్లో ప్రజలు, కార్మికుల సందర్శనార్థమై ఉంచారు. కడసారిగా నాయకున్ని చూడడం కోసం కార్మికులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో తరలివచ్చి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఏఐటీయూసీ నాయకుడు అకాల మరణం చెందడం కార్మిక వర్గానికి తీరనిలోటని అన్నారు. ఆయన మన మధ్యలో లేకపోయినా ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. విజేందర్ అంతిమ సంస్కరణలు నేడు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజేపెల్లి సుధాకర్ రెడ్డి, జి శ్రీనివాస్, ఆసిఫ్ పాషా, తోట రామచందర్, నూకల చంద్రమౌళి, తోపాటు కార్మిక నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సేవలను గుర్తించి కండే సుధాకర్ కు సన్మానం

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లాలో 49వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూ, బడుగు బలహీన అణగారిన వర్గాల హక్కుల కోసం ఎప్పటికప్పుడు తన గొంతు వినిపిస్తున్న సుధాకర్ కృషిని గుర్తిస్తూ ఆయనకు శాలువా కప్పి మెమోంటో అందజేసి ప్రశంసా పత్రం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, కార్యకర్తలు,గౌరవ అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆలోచనల ప్రాముఖ్యతను వివరించారు.

## భారీ వర్షాలకు నేల కూలిన వృక్షం..



**ఆత్మకూరు, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలం పెద్దాపూర్ లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి విగ్రహానికి ఇరు వైపులా ఆనుకొని వేపచెట్టు, రాలచెట్టు, దాదాపు 100 సంవత్సరాల క్రితం ముందు నుండే వుండేవని చుట్టుపక్కల పెద్ద వారు చెపుతున్నారు.అందులో వేపచెట్టు వర్షానికి రాత్రి సుమారు 10 గంటల సమయం లో వర్షంతో పాటు ఈదురు గాలులు రావడంతో వేర్లతో సహా మొత్తం నేల కూలింది పక్కనే రెండు ఇల్లు ఉన్నా వారికి ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.

## నల్లరిబ్బన్లు ధరించి నిరసన



**మహదేవపూర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) .** శుక్రవారం రోజున రైతు వేదిక యందు నిర్వహించిన గ్రామపంచాయతీ ఎంపీటీసీ జెడ్పిటిసి పోలింగ్ సిబ్బందికై ఒకరోజు జరిగిన శిక్షణ కార్యక్రమం అనంతరం. నల్ల రిబ్బన్లతో రాష్ట్ర నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణంక సర్వేను గతహేడది నవంబర్లో ప్రారంభించి డిసెంబర్ వరకు పూర్తి చేసిన సర్వేలో పాల్గొని విజయవంతం చేయడానికి కృషిచేసిన హెన్యుమారేటర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు సూపర్వైజర్లకు ఇప్పటివరకు గౌరవవేత్తనం అందరి దృష్టి ఉన్నందున. దీంతో ఎన్ని మారేటర్లు మిగిలిన సిబ్బంది కలిసి నల్ల రిబ్బన్లు ధరించి శుక్రవారం రోజున నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో. పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్. పసుల శంకర్. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పూతుగంటి అర్జున్ టిఆర్టియు తెలంగాణ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎలుకంటి శరత్ కోసం అనిల్ కుమార్ రాజకుమార్ సాంబయ్య. రవీందర్ .శ్యామ్ రాంబాబు .తిరుపతి .కోటేష్. పోచమ్మలు. సునీత వసంత స్రవంతి. నవీన.మమత. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సరైన పోషకహారంతో క్షయ వ్యాధి అంతం

- డాక్టర్ నెహ్రు నాయక్..



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి గ్రాస్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో 52 మంది క్షయ వ్యాధి గ్రాస్థులకు పోషకహర కిట్లను అందించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యధికారి డా. విరజిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డా. నెహ్రు నాయక్ లు మాట్లాడుతూ క్రమం తప్పకుండ మందులు వాడితే టీబీని జాయించవచ్చని వారు పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ వరప్రసాద్ మాట్లాడుతూ క్రమం తప్పక మందులతో పాటుగా మంచి ఆహారం తీసుకుంటే టీబీని అంతం చేయొచ్చని పంపిణీ చేసిన ఆహార పదార్థాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని వారు చూచించారు. పేదల ఆరోగ్యం సమాజ సంక్షేమం కోసం రెడ్ క్రాస్ సొసైటీ సహకారం అందించటంలో ముందు ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ స్టేట్ మెంబెర్ రవిచంద్ర రెడ్డి ట్రేసురర్ వెంకట్ రెడ్డి సభ్యులు వెంకన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ ఆఫీసర్ బిక్షపతి హెల్త్ ఆఫీసర్ గౌస్ అనిల్ క్షయ వ్యాధి సిబ్బంది నీలిమ అశోక్ రాకేష్ జయరాం అక్బర్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ లు పాల్గొన్నారు.

## పంచ పరివర్తన ద్వారానే సమాజ పరివర్తన సాధ్యం

**కేయూ ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి**

**గణపురం సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** పంచ పరివర్తన ద్వారానే సమాజ పరివర్తన సాధ్యం కేయూ ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి అన్నారు. మండలంలోని కేటీపిపి శివాలయంలో శుక్రవారం విశేషంగా విజయదశమి ఉత్సవాన్ని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం జెన్ కో శాఖ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వక్తగా హాజరై కాకతీయ ప్రొఫెసర్, ఆర్.ఎస్.ఎస్. వరంగల్ విభాగ్ సంయుక్త కార్యదర్శి డా మామిడాల ఇస్తారి మాట్లాడుతూ, ఆర్.ఎస్.ఎస్ దేశంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తోందని, ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సంస్థ సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని, ఇటువంటి సేవా భావం అందరికీ ఆదర్శమని అన్నారు.దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తన" కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు.

## ఈనెల 28 నుండి అక్టోబర్ 3 వరకు మార్కెట్ యార్డు కు సెలవు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 26 ( జనం సాక్షి ) :** దసరాపండుగ సందర్భంగా ఈనెల 28 నుండి అక్టోబర్ 3 వరకు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు సెలవులు ప్రకటించడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఈనెల 28న ఆదివారం, 29న సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ, 30న మంగళవారం దుర్గాష్టమి, అక్టోబర్ 1న బుధవారం మహార్నవమి, 2న గురువారం విజయదశ మి దసరా పండుగ, 3న శుక్రవారం దశమి పండుగ మరసటి రోజు కలిపి 6 రోజులు పాటు వ్యవసాయ మార్కెట్ బంధు ఉంటుందని తెలిపారు. బంధు ఉన్న ఆరు రోజులలో రైతులు తమ సరుకులను మార్కెట్కు తీసుకువచ్చి ఇబ్బందులు పడవద్దు అని తెలిపారు. తిరిగి అక్టోబర్4న మార్కెట్ తీయడం జరుగుతుందని రైతులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, మార్కెట్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తకొండ దేవస్థానంలో భద్రకాళి అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవి రూపంలో అలంకరణ



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 26(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల 5వ రోజు సందర్భంగా భద్రకాళి అమ్మవారిని ప్రత్యేకంగా శ్రీ లలితా త్రిపురసుందరి రూపంలో అలంకరించారు. ఈ ప్రత్యేక అలంకార కార్యక్రమంలో ఆలయ ఈవో పి. కిషన్ రావు, అర్చకులు,ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు, భక్తులు ఘనంగా పాల్గొన్నారు.భక్తులు అమ్మవారి రూపాన్ని దర్శనం చేసుకొని ఆశీస్సులు పొందారు.ఆలయంలో పండితుల చేతుల ద్వారా నిర్వహించిన పూజలు, హారతి కార్యక్రమాలు ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగాయి.

## వీరనారి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి



**తొర్రూరు, సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,తొర్రూరు మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య లు అన్నారు. ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు వీరనారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు.సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కాందాడి అచ్చిరెడ్డి,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల సోమయ్య,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్, బచ్చలి లక్ష్మణ్, వెన్నెం సోమిరెడ్డి,ముద్దం మహబూబ్ రెడ్డి,దేవేందర్ రాజు, కల్లూరి కుశాల్,దీకొండ మధు, అభిరాం నాయక్,గూడెల్లి రామచంద్రయ్య, మహేష్ యాదవ్, మాచర్ల అరవింద్, రమేష్ నాయక్, మేఘ్య నాయక్, రమేష్, మధు, సతీష్,శంకర్,పాషా, కుంభం మహేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.